నేడు మాజీ మంత్రి హరీశ్‌రావు రాక

చిలిపిచెడ్(కొల్చారం), మే 2: కొల్చారం మండల కేంద్రానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి శుక్రవారం రానున్నట్లు మండల యూత్ అధ్యక్షుడు సంతోష్‌రావు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా కొల్చారంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పేర్కొన్నారు. ప్రచారంలో ఎంపీపీ, జడ్పీటీసీ, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, నాయకులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల కింద 562 బడులు ఎంపిక

మాట్లాడుతున్న డీఈవో రాధాకిషన్

పెద్దశంకరంపేట, మే 2: మెదక్ జిల్లాలో 562 బడులు అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ఎంపికయ్యాయని డీఈవో రాధాకిషన్ అన్నారు. గురువారం పెద్దశంకరంపేట లోని బాలుర ఉన్నత పాఠశాల, మూసాపేట ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కలెక్టర్ నిధుల నుంచి రూ.20.62 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ పాఠశాలల్లో జూన్ 5లోపు తాగునీరు, మైనర్ రిపేర్స్, విద్యుత్, నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకొచ్చేలా పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ ఎంలు వెంకటేశం, విఠల్, విజయ్‌కుమార్, రామచంద్రాచారి తదితరులున్నారు.

గుండెపోటుతో కాంగ్రెస్ నాయకుడు మృతి

శివ్వంపేట, మే 2: కొంతాన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రాములు గుండెపోటుతో గురువారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గుప్తా, పార్టీ మండలాధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, తదితరులు అంత్యక్రియలకు హాజరయ్యారు.

భక్తి శ్రద్ధలతో శ్రీవారి రథోత్సవం

చేగుంట, మే 2: కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ 41వ వార్షికోత్సవాన్ని అర్చకులు వాసుదేవచారి, యాగ్నికులు చిలకమర్రి ఫణీంద్రాచార్యుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. బచ్చు సుదర్శన్‌గుప్తా దంపతుల ఆధ్వర్యంలో స్వామి వారికి వైదిక కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో చేగుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాగరాజు, శేఖర్, పాల్గొన్నారు.

పురుగు మందు తాగి వ్యక్తి మృతి

గోవర్ధన్ రావుత్ (ఫైల్)

శివ్వంపేట, మే 2: గుర్తు తెలియని పురుగు మందు తాగి వ్యక్తి మృతి చెందిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. ఎస్సై మహిపాల్‌రెడ్డి కథనం ప్రకారం.. మండలంలోని రూప్లతండాలో రాంసింగ్ వద్ద ఇటుక బట్టీల వద్ద ఒడిషా రాష్ట్రానికి చెందిన గోవర్ధన్ రావుత్ (24) పని చేస్తూ జీవిస్తున్నాడు. కుటుంబ తగాదాలతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 1న గుర్తుతెలియని పురుగు మందు తాగి వాంతులు చేసుకున్నాడు. అన్న వరుసైన కైలాశ్ ఏమైందని అడగడంతో పురుగు మందు తాగానని చెప్పాడు. వెంటనే నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు, అక్కడ నుంచి సంగారెడ్డి దవాఖానకు తరలించారు. గురువారం పరిస్థితి విషమించి మృతి చెందాడు. కైలాశ్‌రావుత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ముగిసిన బేతాళ స్వామి జాతర

అల్లాదుర్గం, మే 2: అల్లాదుర్గం బేతాళస్వామి ఉత్సవాలు తొమ్మిది రోజులు పాటు ఘనంగా నిర్వహించారు. గురువారం చివరి రోజు పాశిబండ్లను ఊరేగించారు. బేతాళ స్వామి, దుర్గమ్మ, పోచమ్మ దేవతల ఆలయాల చుట్టూ పాశిబండ్ల ప్రదక్షణ చేశారు. భక్తులు భారీగా వచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


నర్సాపూర్: పట్టణంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్


రామాయంపేట బీసీ కాలనీలో బీఆర్ఎస్ ప్రచారం

చేగుంట: ఇంటింటి ప్రచారంలో ఎంపీ అభ్యర్థి బంధువులు

బూటకపు హామీలతో కాంగ్రెస్ కాలయాపన

మెదక్ మున్సిపాలిటీ: రషీద్ కాలానీలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి సతీమణి ప్రణీతారెడ్డి

రామాయంపేట: పట్టణంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కొడుకు, కోడలు

- అభివృద్ధిని గుర్తించి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి
- రైతులను కాపాడింది సీఎం కేసీఆర్ ఒక్కరే
- మెదక్ ఎంపీగా వెంకట్రామిరెడ్డిదే గెలుపు
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- ఇంటింటి ప్రచారంలో అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కొడుకు, కోడలు
- మహిళల నుదుటన తిలకం దిద్ది ప్రచారం
- ఊపందుకున్న బీఆర్ఎస్ ప్రచారం

మెదక్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ఊపందుకున్నది. గురువారం జిల్లా వ్యాప్తంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతతత్వ బీజేపీ, అబద్ధపు హామీల కాంగ్రెస్ పార్టీలతో ఒరిగేదేమీ లేదన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల ముసుగులో ప్రజలను మరోసారి మభ్యపెట్టి, మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని, మోసపోతే గోసపడతామని అన్నారు. తెలంగాణ ఏర్పాటైనప్పటి నుంచి నేటి వరకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క పైసా ఇవ్వలేదని, రాష్ట్రానికి వచ్చిన పీఎం మోదీ తెలంగాణ అభివృద్ధికి కారకులం మేమే అని చెప్పకోవడం సిగ్గుచేటన్నారు. మెదక్ బీఆర్ఎస్ ఎంపీగా అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన కుమారుడు భరద్వాజ్‌రెడ్డి, కోడలు స్నేహ రెడ్డి రామాయంపేటలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. - న్యూస్‌నెట్‌వర్క్, మెదక్, మే2


నర్సాపూర్‌లో మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమొద్దీన్

నిజాంపేట: సమావేశంలో మాట్లాడుతున్న రంజిత్‌గౌడ్

తూప్రాన్: గుండ్రెడ్డిపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

చేగుంట మండలంలో హోం పోలింగ్


చిన్నశివునూర్‌లో హోం పోలింగ్‌లో ఎన్నికల అధికారి గియాన్నిస్సాబేగం, సిబ్బంది

చేగుంట, మే 2: పోస్టల్ బ్యాలెట్‌ను ఎన్నికల అధికారి గియానిస్సాబేగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. మండలంలోని బీ కొండపూర్, అనంతసాగర్, చిట్టోజిపల్లి,కరీంనగర్, రాంపూర్, గొల్లపల్లి, మక్కరాజిపేట, చందాయిపేట, పెద్ద శివునూర్, చిన్నశివునూర్ ఉల్లితిమ్మాయిపల్లి, చేగుంట, రెడ్డిపల్లిలో 26 మంది, మాసాయిపేట మండలంలో ఐదుగురు మొత్తం 31 మంది హోం పోలింగ్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తహసీల్దార్ గియానిస్సాబేగం తెలిపారు. కార్యక్రమంలో అధిరులు నర్సింగ్ యాదవ్, ఆంజనేయులు, లతాంబార్‌రావు, పోలీసులు పాల్గొన్నారు.

వడదెబ్బతో టంకర వ్యాపారి మృతి

శాఖయ్య(ఫైల్)

చిలిపిచెడ్(కొల్చారం), మే 2: వడదెబ్బతో టంకర వ్యాపారి మృతి చెందిన ఘటన కొల్చారంలో గురువారం జరిగింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కొల్చారం గ్రామానికి చెందిన కుమ్మరి శాఖయ్య అలియాస్ ఏడుకొండలు (53) మామిడి టంకర తయారీ వ్యాపారం చేస్తూ కొట్టు నడిపించుకుంటూ జీవిస్తున్నాడు. పది రోజులుగా చుట్టుపక్కల గ్రామాల్లోంచి మామిడి కాయలు తీసుకొస్తూ కొల్చారంలో తన ఇంటి వద్ద కూలీలతో టంకర తయారు చేయిస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం మామిడి కాయలు తీసుకొచ్చేందుకు రంగంపేట గ్రామానికి వెళ్లాడు. మధ్యాహ్నం సమయంలో ఒకే సరిగా అస్వస్థతకు గురయ్యాడు. దీంతో స్థానికులు చికిత్స కోసం మెదక్ ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. శాఖయ్య గత కొద్ది రోజులుగా ఎండలో తిరగడంతో వడదెబ్బకు గురై మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

పోలీసుల అదుపులో మతిస్థిమితంలేని వ్యక్తి

వివరాలు సేకరిస్తున్న ఏఎస్సై సాదత్‌మియా

రామాయంపేట, మే 2: రామాయంపేట శివారులోని కేసీఆర్ కాలనీలో మతిస్థిమితం లేని వ్యక్తి రాత్రంతా కాలనీలో తిరుగుతుండగా కాలనీవాసులు పట్టుకుని గురువారం పోలీసులకు అప్పగించారు. సదరు వ్యక్తి గురించి ఆరా తీయగా మండలంలోని శివ్వాయపల్లె గ్రామానికి చెందిన వ్యక్తని తెలిసి, ఆయన తల్లిదండ్రులకు పిలిపించి అప్పగించారు. తమ కొడుకుకు మతిస్థిమితం సరిగా లేక ఇలా తిరుగుతున్నాడని వారు తెలిపారు.

అదుపు తప్పి వడ్ల లారీ బోల్తా

బోల్తా పడిన లారీ

శివ్వంపేట, మే 2: వడ్ల లారీ అదుపు తప్పి బొల్తాపడిన ఘటన గూడురు గ్రామ శివారులోని ప్రధానరోడ్డుపై గురువారం జరిగింది. శివ్వంపేటకు చెందిన వడ్లను ఓ లారీలో దాదాపు 700 సంచుల వరకు ఎక్కించి ఓ రైస్‌మిల్లుకు తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో రోడ్డు పక్కన నిలుపుదామని డ్రైవర్ భావించి రోడ్డు కిందకు దించే క్రమంలో ఒక్కసారిగా లారీ బోల్తాపడింది.

మెదక్‌పై కాంగ్రెస్ సర్కారు వివక్ష!

- మెదక్ మెడికల్ కళాశాలకు కేసీఆర్ ప్రభుత్వం 100 సీట్లు కేటాయింపు
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 సీట్లకు కుదింపు
- మరో 50 సీట్లు సీఎం నియోజకవర్గం కొడంగల్‌కు తరలింపు

మెదక్, మే 2 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెదక్‌కు కేటాయించిన 100 సీట్లలో 50 సీట్లను సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌కు తరలించారు. కేసీఆర్ ప్రభుత్వం మెదక్‌కు మంజూరు చేసిన మెడికల్ కళాశాలకు 100 సీట్లు కేటాయించి, తరగతుల నిర్వహణ అనుమతుల కోసం మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ప్రతిపాదనలు పంపించారు. ఫలితంగా 2024-25 విద్యా సంవత్సరం నుంచి 100 సీట్లకు అడ్మిషన్లు స్వీకరించేందుకు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతులు కూడా ఇచ్చింది. మెదక్ పట్టణ శివారులోని పిల్లికోట్టాల్ మెదక్-చేగుంట ప్రధాన రహదారి సమీపంలో రూ.17 కోట్లతో మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని నిర్మించారు. దానికి ఎదురుగా ఉన్న 14 ఎకరాల అసైన్డ్ భూమిని మెడికల్ కళాశాల కోసం గుర్తించారు. మెడికల్ కళాశాల ఏర్పాటుకు అప్పటి మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కానీ అసెంబ్లీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఆ పనులు ఆగిపోయాయి.

మెడికల్ కళాశాలతో ప్రయోజనాలు

మెడికల్ కళాశాల ఏర్పాటైతే జిల్లా కేంద్ర దవాఖాన అందుబాటులోకి వస్తుంది. 2024-25 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభమవుతాయి. దీంతో 200 పడకల సామర్థ్యం గల బోధన దవాఖాన ఏర్పాటవుతుంది. ఆయా విభాగాల్లో వైద్యులు, సిబ్బంది రానున్నారు. అత్యవసర కేసులను ఇకపై హైదరాబాద్‌కు కాకుండా మెదక్ జిల్లా ప్రభుత్వ కేంద్ర దవాఖానకు పంపించే అవకాశం ఉంటుంది.

ఎక్కడి ధాన్యం అక్కడే..!

చిట్కుల్‌లో పేరుకుపోయిన ధాన్యం కుప్పలు

- సక్రమంగా జరగని ధాన్యం కొనుగోళ్లు
- కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యం
- చిట్కుల్‌లో నెల నుంచి రెండు లారీల ధాన్యం మాత్రమే తరలిపు
- ఆందోళన చెందుతున్న రైతులు

చిలిపిచెడ్(కొల్చారం), మే 2: మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలంలో యాసంగి ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.చిలిపిచెడ్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో, సోమక్కపేటలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నెల కిందట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా, ఈ కేంద్రాలకు రైతులు తీసుకెళ్లిన ధాన్యాన్ని వెంటనే తూకం వేయకుండా తాలు,తేమ శాతం ఉందని చెప్పి నిర్వాహకులు కొనడంలేదు. దీంతో రైతులు ధాన్యం సెంటర్లలో కుప్పలుగా పేరుకుపోతున్నది.చిట్కుల్‌లో నెల నుంచి రెండు లారీల ధాన్యం మాత్రమే తరలించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సోమక్కపేట పీఏసీఎస్ పరిధిలోని కౌడిపల్లి మండలం మంతాయిపల్లి తండా నుంచి ఒక్క గింజ ధాన్యం తరలించకపోవడంతో రైతులు వ్యాపారులకు అమ్ముకొటున్నారు. కొల్చారం మండలం దుంపలకుంట రైస్‌మిల్ వద్ద లారీల నుంచి ధాన్యం త్వరగా అన్‌లోడ్ చేయడం లేదు. దీంతో ధాన్యం లారీలు మెదక్ - సంగారెడ్డి ప్రధాన రోడ్డుపై నిలిచిపోయాయి. లారీ డ్రైవర్స్ సైతం ఇబ్బందులకు గురవుతున్నారు. అకాల వర్షాలు కురిస్తే రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. వెంటనే అధికారులు వేగంగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

ఆటోలో ధాన్యం తీసుకుపోతున్న రైతు

కౌడిపల్లి మండలం మంతాయిపల్లి తండాలో ధాన్యం

రోడ్డుపై నిలిచిన కొల్చారం మండలం దుంపలకుంట రైస్‌మిల్ వద్ద లారీలు

బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

నిజాంపేట, మే 2: మండలంలోని చల్మెడ గ్రామానికి చెందిన ముదిరాజ్, కురుమ సంఘం సభ్యులు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. అనంతరం మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో 300 మంది ఇతర పార్టీలకు చెందిన వారికి హరీశ్‌రావు బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమిష్టి కృషితో విజయం సాధిస్తామని, బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపునకు కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బాల్‌రెడ్డి, పార్టీ మండల, గ్రామ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, బాబు, కల్వకుంట పీఏసీఎస్ చైర్మన్ అందె కొండల్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ భాస్కర్‌రావు, మాజీ ఎంపీటీసీ నాళం కిష్టాగౌడ్, ఆలయ మాజీ చైర్మన్ మహేశ్, ముదిరాజ్, కురుమ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి

సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేశ్ వ్యాస్

వీడియో కాన్ఫరెన్స్‌లో సాధారణ పరిశీలకుడు సమీర్ మాధవ్ కుర్కోటి, వ్యయ పరిశీలకుడు సునీల్ కుమార్ రాజ్వాన్సి, ఎన్నికల అధికారి రాహుల్‌రాజ్, ఎస్పీ బాలస్వామి

మెదక్, మే 2 (నమస్తే తెలంగాణ): ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేశ్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, మెదక్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్, సాధారణ పరిశీలకుడు సమీర్ మాధవ్ కుర్కోటి, వ్యయ పరిశీలకుడు సునీల్ కుమార్ రజ్వాన్సి, ఎస్పీ బాలస్వామి పాల్గొన్నారు. నితేశ్ వ్యాస్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. సి విజల్ యాప్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు. రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 70 శాతం ఓటర్ స్లిప్పులు పంపిణీ చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ప్రచారం


ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్, మే 2: మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ ప్రచారం నిర్వహించారు. మండలంలోని చిన్నచింతకుంట, పెద్దచింతకుంట, రెడ్డిపల్లి, మంతూర్, ఖాజీపేట్ గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతిరేశ్‌నాయక్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గుప్తా, పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మండల అధ్యక్షుడు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

బీజేపీ స్టార్ క్యాంపెయినర్ చీకోటి ప్రవీణ్‌కుమార్

చేగుంటలో మాట్లాడుతున్న బీజేపీ స్టార్ క్యాంపెయినర్ చీకోటి ప్రవీణ్‌కుమార్

చేగుంట, మే 2: ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీజేపీ స్టార్ క్యాంపెయినర్ చీకోటి ప్రవీణ్‌కుమార్ అన్నారు. చేగుంటలో బీజేపీ కార్నర్ మీటింగ్‌లో ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి గెలిచిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలుచేస్తానని, ఆరు నెలలు గడుస్తున్నా ఒకటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. రఘునందన్ రావు ఎంపీగా గెలిపిస్తే కేంద్ర మంత్రి అవుతారన్నారు. కార్యక్రమంలో చేగుంట, నార్సింగి మండలాల అధ్యక్షులు చింతాల భూపాల్, బాల్‌రెడ్డి, గోవింద్, మాజీ ఎంపీపీ కర్ణపాండు, మాజీ సర్పంచులు మంద బాల్‌చందర్, నాగభూషణం, రఘువీర్‌రావు, భిక్షపతి, వైస్ ఎంపీపీ మున్నూర్ రాంచంద్రం పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించండి

వెల్దుర్తి, మే 2: మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావును గెలిపించాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు యాదగిరి అన్నారు. గురువారం మండలంలోని ఉప్పులింగాపూర్ గ్రామంలో బీజేపీకి మద్దతు తెలుపుతూ ఎమ్మార్పీఎస్ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు శేఖులు, ఎల్లేశ్, వినోద్, శరత్, నరేశ్, రవి, స్వామి, తిరుపతి పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పుల పంపిణీ

ఓటరు స్లిప్పులు ఇస్తున్న తహసీల్దార్ తులసీరామ్

వెల్దుర్తి, మే 2: మండలంలోని యశ్వంతరావుపేట, మనేపల్లి, మంగళపర్తి గ్రామాల్లో ఓటర్ స్లిప్పుల పంపిణీని తహసీల్దార్ తులసీరామ్ గురువారం పరిశీలించారు. మండలంలోని గ్రామాలకు 24,402 ఓటర్ స్లిప్పులు వచ్చాయని, సూపర్ వైజర్ల పర్యవేక్షణలో బూత్ లెవల్ అధికారులు పంపిణీ చేస్తారని తహసీల్దార్ తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

పిల్లుట్లలో పారిశుధ్య కార్మికులను సన్మానం

శివ్వంపేట, మే 2: మండలంలోని పిల్లుట్ల గ్రామంలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఎండీ వాహిద్‌కు ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో రాఘవరెడ్డి, బండారి గంగాధర్, బేస్త కిష్టయ్య, బి.ప్రభు, గుర్రాల బాలేశ్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, గాండ్ల రాములు, పెద్దపులి సతీశ్ ఉన్నారు.